# <u>పత్రికా ప్రకటన</u>

తేది.13.07.2017.

## యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్ధులకు అవగాహన కలిగించిన పోలీస్ అధికారులు

క్రొత్తగా విద్యా సంస్థలు ప్రారంభించిన నేపథ్యంలో కళాశాలల్లో ర్యాగింగ్ వికృత చర్యల వలన కలిగే దుష్పరిణామాల గురించి అందరికీ తెలియజేసి సామాజిక స్పృహ కలిగించి తద్వారా విద్యాసంస్థల్లో ఎక్కడా ర్యాగింగ్ దుశ్చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ది. 10.07.2017 నుండి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కళాశాలల్లో సమావేశాలు నిర్వహించి విద్యార్ధులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కలిగించడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ది. 13.07.2017న విద్యా సంస్థల్లో ర్యాగింగ్ అనాగరిక చర్యలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్తలు, ర్యాగింగ్ నిరోధక చట్టాలు, ర్యాగింగ్‌కు పాల్పడితే విధించే శిక్షలు, ర్యాగింగ్‌పై న్యాయస్థానాలు ఇచ్చిన మార్గదర్శకాలు, కళాశాలలు మరియు విద్యాసంస్థలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, ర్యాగింగ్ నిరోధానికి ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు మరియు అధ్యాపకుల పాత్రపై అవగాహన కలిగించడం జరిగింది. అలాగే ర్యాగింగ్‌కు పాల్పడి శిక్షలు పడిన వారు భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, విద్యార్ధులు చదువుపై దృష్టి సారించి తల్లి దండ్రులు గర్వపడే విధంగా వృద్ధిలోకి రావాలని అవగాహన కలిగించారు.

ఏవైనా సమస్యలు ఎదురైన పక్షంలో డయల్ 100కు లేదా విజయవాడ సిటీ పోలీస్ మొబైల్ యాప్ **4th Lion**లో ఉన్న ఎస్.ఓ.ఎస్. బటన్ నొక్కడం ద్వారా గాని సమాచారం అందించిన పక్షంలో త్వరిత గతిన సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొందరు విద్యార్ధుల తమపేరు బయటకు వస్తే పరువుపోతుందని లేదా ఏదైనా జరుగుతుందనే భయాన్ని విడనాడి ధైర్యంగా సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు చాలా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. కళాశాలకు వచ్చే జూనియర్ విద్యార్ధులకు సీనియర్ విద్యార్ధులు ధైర్యం చెప్పి వారిలో ఆత్మ విశ్వాసం కలిగించాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తులు ఎవరైనా చట్టపరిధిలో శిక్షార్హులేనని ఈ సందర్భంగా విద్యార్ధులకు తెలియజేయడం జరిగింది.

**ది. 13.07.2017న (1) ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో నోవా ఇంజనీరింగ్ కళాశాల నందు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సమావేశాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి వెస్ట్‌జోన్ ఏసిపి శ్రీ జి.రామకృష్ణ గారు, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఛవాన్ గారు, ఎస్ఐలు, మహిళా మిత్ర కమిటీ సభ్యులు, కళాశాలల యాజమాన్యాలు, అద్యాపకులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.**

**2) నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో వికాస్ ఇంజనీరింగ్ కళాశాల నందు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సమావేశాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.రమణకుమార్ ఐపిఎస్ గారు, నార్త్‌జోన్ ఏసిపి శ్రీమతి శ్రావణి గారు, ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సహేరా గారు, ఎస్ఐలు, మహిళా మిత్ర కమిటీ సభ్యులు, కళాశాలల యాజమాన్యాలు, అద్యాపకులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.**

**3) ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శ్రీనివాస ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ కళాశాల నందు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సమావేశాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర రావు గారు, ఎస్ఐలు, మహిళా మిత్ర కమిటీ సభ్యులు, కళాశాలల యాజమాన్యాలు, అద్యాపకులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.**

**4) ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల నందు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సమావేశాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి లా&ఆర్డర్-1 డిసిపి డా॥శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీధర్‌గారు ఎస్ఐలు, మహిళా మిత్ర కమిటీ సభ్యులు, కళాశాలల యాజమాన్యాలు, అద్యాపకులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.**

-- xx --